## మహిళా ఓట్లే అధికం

దస్తురాబాద్, నవంబర్ 19 : ప్రస్తుత శాసనసభ ఎన్నికలకు సంబంధించిన ఓటర్ల తుది జాబితాను ఎన్నికల కమిషన్ ప్రకటించింది. ఈ జాబితా ప్రకారం మండలంలోని 20 పోలింగ్ బూత్‌లలో 12,705 మంది ఓటర్లున్నారు. ఇందులో 6,505 మంది మహిళలు, 6,199 మంది పురుషులు ఉన్నారు. పురుషుల కంటే 306 మంది మహిళలు ఎక్కువగా ఉన్నారు. కాగా, అక్టోబర్ 4న ప్రకటించిన తుది జాబితా కంటే ఈ జాబితాలో 63 మంది ఓటర్లు పెరిగారు. అత్యధికంగా దస్తురాబాద్‌లో 1993 మంది ఓటర్లు, అత్యల్పంగా ఎర్రగుంటలో 256 మంది ఓటర్లు ఉన్నారు. ఈ ఎన్నికల్లో మహిళా ఓటర్లే కీలకం కానున్నారు.

## భక్తి మార్గమే అత్యుత్తమమైనది


పల్లకీ మోస్తున్న జడ్పీచైర్మన్ రాథోడ్ జనార్దన్

ఉట్నూర్, నవంబర్ 18 : ప్రపంచంలో భక్తిమార్గమే అత్యుత్తమైనదని ఆదిలాబాద్ జడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్దన్ అన్నారు. ఆదివారం పండరిపురి భక్తులకు ఇంట్లో ఆశ్రమం ఇచ్చి, భోజనాలు పెట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పండరిపురి యాత్ర యేటా కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా నుంచి ప్రారంభమై, ఉట్నూర్ మీదుగా సాగుతుందన్నారు. పండరిపురి యాత్రలో తాను పాల్గొంటానని తెలిపారు. అలాగే భక్తులకు తోచిన సహాయ, సహకారాలు అందిస్తానని చెప్పారు. నేటి సమాజంలో ప్రజల వద్ద సమయం లేక భక్తికి దూరమవుతున్నారన్నారు. భక్తి మార్గానికి ఎక్కువ ప్రాధాన్యమివ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ జడ్పీటీసీ రాథోడ్ చారులత, భక్తులు, మహరాజ్‌లు పాల్గొన్నారు.

## మద్యం పట్టివేత

ఖానాపూర్ రూరల్, నవంబర్ 19 : మండలంలోని గొసంపల్లి గ్రామానికి చెందిన భూక్యా రాజు 15 లీటర్ల గుడుంబాను బావపూర్ (కే) గ్రామానికి తరలిస్తుండగా, ఎక్సైజ్ పోలీసులు పట్టుకున్నారు. అదుపులోకి తీసుకొని, కేసు నమోదు చేశారు. సీఐ సంపత్ కృష్ణ, ఎస్ఐ రాయబారపు రవి కుమార్, గౌతం, వెంకటేశ్, భాస్కర్ పాల్గొన్నారు.

## ఓటుహక్కు వినియోగించుకోవాలి

ఇంద్రవెల్లి, నవంబర్19 : ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో ఓటర్లు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఉట్నూర్ సీఐ రామకృష్ణ, ఎస్ఐ డీ సునీల్ సూచించారు. మండలంలోని కెస్లాపూర్, పిట్టబొంగరం, దస్నాపూర్, డొంగర్‌గాం, భీంజీతండా, హర్కాపూర్‌తండా గ్రామాల్లోని పోలింగ్‌కేంద్రాలను ఆదివారం పరిశీలించారు. సమస్యలతోపాటు, కల్పించే సౌకర్యాలపై ఆరాతీశారు. అనంతరం గ్రామాల్లోని ప్రజలతోపాటు ఓటర్లకు ఎన్నికల నిబంధనలతోపాటు, ఓటుహక్కుపై అవగాహన కల్పించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టిపెట్టి, ఓటర్లకు అన్ని సౌకర్యాలు కల్పించేందుకు పోలీస్ శాఖ తరఫున అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాలన్నారు. ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లోనవకుండా ఓటు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


పోలింగ్‌కేంద్రాన్ని పరిశీలిస్తున్న సీఐ రామకృష్ణ, ఎస్ఐ సునీల్

# ప్రజా సంక్షేమమే బీఆర్ఎస్ లక్ష్యం

- ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా జాన్సన్ నాయక్‌ను గెలిపించండి
- ఉట్నూర్ జడ్పీటీసీ చారులత
- నర్సాపూర్(బీ) గ్రామంలో ప్రచారం
- ఆయా మండలాల్లో పార్టీ నాయకులు ఇంటింటా తిరుగుతూ ఓట్ల అభ్యర్థన


పెంబి : మెరునిపరుపు గ్రామంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఉట్నూర్ రూరల్, నవంబర్ 19 : ప్రజా సంక్షేమ బీఆర్ఎస్ పార్టీ లక్ష్యమని జడ్పీటీసీ చారులత రాథోడ్ అన్నారు. మండలంలోని నర్సాపూర్(బీ) గ్రామంలో ఆదివారం డీసీసీబీ డైరెక్టర్ ప్రభాకర్ రెడ్డి, వైస్ ఎంపీపీ దావులే బాలాజీతో కలిసి ఆమె ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి నిరుపేద ప్రజలకు అండగా బీఆర్ఎస్ పార్టీ నిలిచిందన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి, ఖానాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా జాన్సన్ నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. అనంతరం కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు బీఆర్ఎస్‌లో చేరగా, వారికి గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పెందుర్ కళావతి, మాజీ కో-ఆప్షన్ సభ్యుడు ము జీబ్, సిడాం సోనేరావ్, పవార్ భారత్, నాయకులు పాల్గొన్నారు.

### లక్కారంలో..

లక్కారం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మర్సుకోల తిరుపతి నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఇంటింటా తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. బీఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కోల సత్తన్న, భూమన్న, మక్బుల్, బలవంత్, ముంజం అనుదీప్, గంగేశ్వర్, ఆశన్న, మర్సుకోల సరస్వతి, పోసక్క, బబిత, రంజనాబాయి, రాజమణి, దూట మహేందర్, సాజిత్ సిద్దికి, గంగరాజు, కేశవ్, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

### నడ్డంగూడలో..

నడ్డంగూడ గ్రామంలో మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడు రషీద్ నాయకులతో కలిసి ముమ్మరం ప్రచారం నిర్వహించారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మరోసారి కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జాన్సన్ నాయక్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

### పులిమడుగులో..

పులిమడుగు గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు బాబా శ్యాం, ప్రదీప్ నాయకులతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ కర పత్రాలు పంచుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను కోరారు. బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టోను వివరిస్తూ ఖానాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి జాన్సన్ నాయక్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### భూక్యా జాన్సన్ నాయక్‌ను గెలిపించండి..

పెంబి, నవంబర్ 19 : కారు గుర్తుకు ఓటు వేసి ఖానాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా జాన్సన్ నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ సోషల్ మీడియా మండలాధ్యక్షుడు బడుగు మల్లేశ్ కోరారు. మండలంలోని కోశగుట్ట, రావిగుడెం గ్రామంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనుల గురుంచి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజు, చెట్టి ధర్మేందర్, మోహన్‌రెడ్డి, సూతారి రమేశ్, బోరె రమేశ్, రియాజ్, గోధూరి సరోజ తదితరులు పాల్గొన్నారు.

### బీఆర్ఎస్ శ్రేణుల ప్రచారం..

ఖానాపూర్, నవంబర్ 19 : ఖానాపూర్ నియోజకవర్గ వ్యాప్తంగా బీఆర్ఎస్ ప్రచారం జోరుగా సాగుతున్నది. పార్టీ శ్రేణులు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తున్నాయి. ఇందులో భాగంగా ఖానాపూర్ పట్టణంలోని ఐదోవార్డు టవర్స్ కాలనీలో పట్టణ అధ్యక్షుడు పరిమి సురేశ్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం విస్తృతంగా నిర్వహించారు. ఖానాపూర్‌తో పాటు నియోజకవర్గం అభివృద్ధే లక్ష్యంగా సేవ చేసేందుకు వచ్చిన భూక్యా జాన్సన్‌నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నేత శ్యాం, జగదీశ్, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

### బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలి..

ఉట్నూర్, నవంబర్ 19 : బీఆర్ఎస్ అభ్యర్థి జాన్సన్ నాయక్‌ను గెలిపించాలని ఆ పార్టీ ఎస్సీ సెల్ నాయకుడు కొల్లూరు స్వామి ప్రజలను కోరారు. అంగడిబజార్‌లో ఇంటింటా తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు సమాన అభివృద్ధి చేసింది కేసీఆరేనని పేర్కొన్నారు. కావున ఇంకా అభివృద్ధి జరగాలంటే కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిగా గెలిపించాలన్నారు. అనంతరం ఓటర్ లిస్ట్‌లో పేర్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మల్లయ్య, నాతరి నరేశ్, ప్రమోద్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

### గ్రామాల్లో వేగంగా ప్రచారం..

ఖానాపూర్ రూరల్, నవంబర్ 19 : మండలంలోని బీర్నంది పంచాయతీ పరిధి రంగపేట్‌లో బీఆర్ఎస్ నాయకులు విస్తృత ప్రచారం నిర్వహించారు. గ్రామంలో ఇంటింటా తిరుగుతూ కారు గుర్తుకు ఓటువేయాలని కోరారు. ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా భూక్యా జాన్సన్ నాయక్‌ను గెలిపించి, గ్రామాల్లో అభివృద్ధికి మార్గదర్శిగా నడిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శంకర్, భూమేశ్, గ్రామస్తులు పాల్గొన్నారు.


ఖానాపూర్‌లో..


ఉట్నూర్ : కరపత్రాలను అందిస్తున్న నాయకులు


ఖానాపూర్ రూరల్ : రంగపేట్‌లో..

# ఇంటి పన్ను సకాలంలో వసూలు చేయాలి

- ప్రతీ షాపునకు జీపీ లైసెన్స్ జారీ చేయాలి
- డీపీవో శ్రీనివాస్

ఇంద్రవెల్లి, నవంబర్ 19 : గ్రామ పంచాయతీలో పెండింగ్‌లో ఉన్న ఇంటి పన్నుతోపాటు రెగ్యులర్ ఇంటి పన్ను సకాలంలో వసూలు చేయాలని డీపీవో శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలోని ఇంద్రవెల్లి గ్రామపంచాయతీలో ఆదివారం జీపీ అధికారులతో కలిసి పర్యటించారు. దుకాణాలకు సంబంధించిన పెండింగ్ బకాయిలను వసూలు చేశారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో రికార్డులు పరిశీలించి, పెండింగ్ బకాయిలతోపాటు, ఇంటి పన్నులు, కొత్త దుకాణాలకు జారీ చేసిన లైసెన్స్‌ల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దుకాణాలతోపాటు, ఇండ్లకు సంబంధించిన పన్నులు వసూలు చేసి, ఇచ్చిన లక్ష్యాన్ని పూర్తి చేయాలన్నారు. దుకాణాలు పెంచిన వారికి టాక్స్ పెంచి వసూలు చేయాలన్నారు. పన్నులు చెల్లించని వారికి నోటీసులు జారీ చేసి, చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో పారిశుధ్యంపై దృష్టిపెట్టి, పనులు చేయాలన్నారు.

### పోలింగ్ కేంద్రంలో సౌకర్యాలు కల్పించాలి..

ఇంద్రవెల్లిలోని పోలింగ్ కేంద్రంలో ఓటర్లకు అన్ని సౌకర్యాలు కల్పించాలని డీపీవో శ్రీనివాస్ అన్నారు. పోలింగ్‌కేంద్రాన్ని పరిశీలించారు. గోడలపై అంటించిన ఓటర్ జాబితను పరిశీలించి, సౌకర్యాలపై ఆరా తీశారు. విద్యుత్, తాగునీటి, కుర్చీలు, బెంచీలు, బారికేడ్ల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. వికలాంగుల కోసం వచ్చిన విల్‌చైర్లను పరిశీలించి, పలు సూచనలు చేశారు. ఎన్నికల రోజు ఓట్లు వేసేందుకు వచ్చే ఓటర్లకు అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. ప్రత్యేక బారికేడ్లు ఏర్పాటు చేసి, ఓటర్లను లోనికి పంపించే ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఓటర్లకు అనుగుణంగా పూర్తి ఏర్పాట్లు ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జీపీ ఈవో సంజీవరావ్, సిబ్బంది శంకర్‌లాల, ఇద్రిష్, నారాయణ, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.


పారిశుధ్య పనిముట్లను పరిశీలిస్తున్న డీపీవో శ్రీనివాస్